అంబేడ్కర్ జయంతి వేడుకలు

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, అంటరానితనం నిర్మూలనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట టౌన్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ



నూతనకల్ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : తుమ్మల పెన్‌పహాడ్‌లో జైభీమ్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, తదితరులు



పెన్‌పహాడ్ : అనాజిపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఏఎస్పీ నాగేశ్వరరావు



తాళ్లగడ్డ (సూర్యాపేట) : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ



భానుపురి : నివాళులర్పిస్తున్న తెలంగాణ జన సమితి నాయకులు



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



చివ్వెంల : సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సూర్యాపేట అర్బన్ : అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



సూర్యాపేట అర్బన్ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు



సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, తదితరులు



తుంగతుర్తిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్



అర్వపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



తిరుమలగిరి : నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూర్ (ఎస్) : నెమ్మికల్‌లో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



మద్దిరాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



నాగారం : ఈటూరులో నివాళులర్పించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్



భానుపురి : కలెక్టరేట్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా అధికారులు, ఉద్యోగులు



సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది



సూర్యాపేట అర్బన్ : అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



భానుపురి : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు



అర్వపల్లి వైజంక్షన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో..



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో..



మద్దిరాల : ముకుందాపురంలో..



నాగారం : పోలీస్ స్టేషన్‌లో..



నాగారం : నివాళులర్పిస్తున్న నాయకులు

క్లుప్తంగా

జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాడుదాం



జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సూర్యాపేట అర్బన్ : జార్జిరెడ్డి స్ఫూర్తితో శాస్త్రీయ, విద్య, సమానత్వ సమాజ స్థాపనకై పోరాడుదామని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. సోమవారం ఇండియన్ చేగువేర, పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరం విజయ్, వంటికొమ్ము నగేష్ రెడ్డి, బీమనపెల్లి ప్రకాష్, భవాని పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మృతికి సంతాపం

సూర్యాపేట టౌన్ : తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ రాథోడ్ అకస్మాత్తుగా మరణించడం బాధాకరమని ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిబ్బందితో కలిసి రమేష్ రాథోడ్ మరణానికి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబానికి అన్నివిధాల సహకారం అందిస్తామని తెలిపారు.

వనజీవి రామయ్య మరణం పర్యావరణానికి తీరని లోటు

సూర్యాపేట అర్బన్ : వనజీవి రామయ్య మరణం పర్యావరణానికి తీరని లోటని గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ ముప్పారపు నరేందర్ అన్నారు. సోమవారం పట్టణంలో వనజీవి రామయ్యకు నివాళులర్పించి మాట్లాడారు. వనజీవి రామయ్య ఆశయ సాధనకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ తోట కిరణ్, న్యాయ సలహాదారు జె.శశిధర్, ఉప్పల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవిని అడ్డుకుంటే జానారెడ్డి చరిత్రహీనుడే..

తుంగతుర్తి : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటే జానారెడ్డి చరిత్రహీనుడు అవుతారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దొనకొండ రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జానారెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణ కోసం పదవులను త్యాగం చేసిన చరిత్ర కోమటిరెడ్డి బ్రదర్స్‌ది అని తెలిపారు. కార్యక్రమంలో చెర్వీరాల రాములు, వగలగాని దశరథ, కాసర్ల రాములు, కాసర్ల చంద్రయ్య, నకిరేకంటి అయోధ్య, దాచుపల్లి సతీష్, ఓర్సు క్రాంతి పాల్గొన్నారు.

వెంకటమ్మ మృతికి సంతాపం

తిరుమలగిరి: తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. సోమవారం గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, టెస్కాబ్ చైర్మన్ ఎం.రవీందర్‌రావులు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దిరాల : రెడ్డిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని గోరెంట్ల, ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలోని జి.కొత్తపల్లి గ్రామాలకు 11కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నూతనకల్ : వెంకెపల్లి, దిర్శనపల్లి సబ్‌స్టేషన్ పరిధి లోని మాచనపల్లి, లింగంపల్లి గ్రామాల్లో 11కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు చేపడుతుండటం, చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ కుమార్ సోమవారం తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దాత సహకారంతో వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతు

పెన్‌పహాడ్ : దూపహాడ్‌లో నిరుపయోగంగా వాటర్‌ప్లాంట్‌కు గ్రామానికి చెందిన దాత తుర్క నగేష్ సహకారంతో మరమ్మతులు నిర్వహించి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి స్వప్న, మాజీ సర్పంచ్ తుర్క భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామానికి చెందిన తుర్క నగేష్ సొంతంగా రూ.లక్ష 10వేలు వెచ్చించి వాటర్‌ప్లాంట్‌కు మరమ్మతులు చేయించారని తెలిపారు. దాతకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సోమయ్య, దొంగరి సైదులు, గుంజ వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, మేకల నగేష్, ఏడుకొండలు, అశోక్, నాగయ్య, కాలేబు, పెద హుస్సేనయ్య, బాలస్వామి, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకం

● ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం అమలుచేయడం చరిత్రాత్మకమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లిలోని వైజంక్షన్‌లో సోమవారం అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమిపూజచేసి మాట్లాడారు. 30 ఏళ్ల పాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటాన్ని గుర్తించిన సీఎం రేవంత్‌రెడ్డి అని చెప్పారు. ప్రజల భూములకు భూభారతితో భరోసా ఉంటుందని అన్నారు. సన్నబియ్యం పంపిణీ దేశానికే ఆదర్శమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ యాత్ర మండల కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, బీరవోలు విక్రంరెడ్డి, ఈదురు వీరపయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బి.సైదులు, జలేందర్, స్థల దాత ఉప్పు సత్యనారాయణ, నాయకులు దాసరి సోమయ్య, మహరాజు, పందిరి సురేందర్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీను, నిద్ర సంపత్, రాహుల్, బొడ్డు శంకర్, వజ్జె శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకటాద్రి, నర్సింగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మద్దిరాల : భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ యాత్రలో భాగంగా సోమవారం మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బర్పటి ఉపేందర్, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న, జిల్లా కార్యదర్శి బొబ్బిలి వెంకన్న, ఉపేందర్, పాక అమృతమల్లు, కొమ్ము వెంకన్న, మహిపాల్‌రెడ్డి, సొడం శ్రీనివాస్, పులిగిల్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ ఉత్సవాలు

అర్వపల్లి : తిమ్మాపురం గ్రామంలో సోమవారం జరిగిన గంగదేవమ్మ ఉత్సవాలకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి వేరువేరుగా హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, చల్లా వేణుధర్‌రెడ్డి, నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.

ఫర్నిచర్ బహూకరణ

మద్దిరాల : మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన తాళ్లపల్లి కంఠం సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు రూ.15వేల విలువ చేసే ఫర్నిచర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, బత్తుల పెద్ద వెంకటేశ్వర్లు, సంగని విద్యాసాగర్, రాంమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాయపడిన వారికి పరామర్శ

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దిర్శనపు కృష్ణమూర్తిలు ఇటీవల వివిధ ప్రమాదాలలో గాయపడగా బాధితులను సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. అలాగే ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, ఇందుర్తి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, బైరబోయిన రామలింగయ్య, మహరాజు, కనుకు శ్రీనివాస్, జీడి వీరస్వామి, నిద్ర సంపత్, బద్దం యాదగిరి, పులిచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

అర్వపల్లి : కొమ్మాల గ్రామంలో జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి సోమవారం కళాకారులకు డప్పులను బహూకరించారు. ప్రజలను చైతన్య పర్చడానికి గ్రామాల్లో నిర్వహించే ప్రచారానికి డప్పులను వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో మండడి పూర్ణచంద్రారెడ్డి, కుక్కడపు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, వెంకటాద్రి, నాగయ్య, శ్రీనివాస్, సైదులు, శ్రీను, రవి, ఉదయ్, వెంకట్‌రెడ్డి, గంగయ్య,సాయిలు,సైదులు పాల్గొన్నారు.

వడగండ్లతో అపార నష్టం



తిరుమలగిరిలో వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి



ఆత్మకూరులో రాలిన మామిడికాయలు

తిరుమలగిరి : మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన వడగండ్ల వర్షానికి వరి పంటలు దెబ్బతిన్నాయి. మండల కేంద్రంలో 50 ఎకరాలలో తీవ్ర పంట నష్టం జరిగినట్లు రైతులు వాపోయారు.

అర్వపల్లి : గాలివాన, వడగండ్లతో రైతులు కుదేలయ్యారు. భారీ ఈదురుగాలి, వడగండ్ల వర్షంతో ప్రధానంగా మామిడి తోటలు, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి, సీతారాంపురం, కాసర్లపహాడ్, కోడూరు, పర్సాయపల్లి, అడివెంల తదితర గ్రామాల్లో మామిడి తోటలు పాడయ్యాయి. వరిపొలాలు నేలవారి ధాన్యం రాలిపోయింది. అర్వపల్లిలో అరిగె అచ్చమ్మ, కొమారి మల్లయ్య, కొమారి భిక్షంలతోపాటు పలు పూరి ఇళ్లు ఈదురుగాలికి ధ్వంసమయ్యాయి.

ఆత్మకూర్(ఎస్) : ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికందే దశలో అకాల వర్షం రైతన్నను ఆగమాగం చేసింది. ఆదివారం సాయంత్రం మండల వ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన పడడంతో వరి పంటలు, మామిడి తోటలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా పాతర్లపహాడ్, ఇస్తాళాపురం, ముక్కుడుదేవులపల్లి, ఆత్మకూరు తదితర గ్రామాల్లో వరి పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయి. మరో వారం పది రోజుల్లో కోతకోయాల్సిన మామిడి కూడా ఈదురుగాలులకు నేలపాలయ్యాయి. పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పులు లేచి గోడలు కూలాయి. మండల వ్యాప్తంగా 558 ఎకరాల్లో వరి పంటలు, 18 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



అర్వపల్లి : సీతారాంపురంలోని తోటలో రాలిన మామిడి కాయలు



అర్వపల్లి శివారులో నేలవాలిన వరిపొలం

డ్రగ్స్ నిర్మూలనకు ప్రచారం

తుంగతుర్తి : మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ డ్రగ్స్ నిర్మూలనకు వినూత్న ప్రచారం చేస్తున్నారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం, డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలను పంచుతూ, మైకులో మాట్లాడుతూ విచిత్ర వేషధారణతో ప్రచారం నిర్వహిస్తున్నారు. మత్తు రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తున్నాడు. సోమవారం అతడు తుంగతుర్తిలో ప్రచారం నిర్వహించారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

చివ్వెంల : స్వాతి నక్షత్రం పురస్కరించుకుని ఉండ్రుగొండ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సోమవారి స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. మొదటగా వేదపండితులు తమ మంత్రోచ్ఛరణతో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భూదేవి, శ్రీదేవి సమేతంగా వైభవంగా వివాహం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, బండకవి క్రిష్ణమోహన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల బాధితులను ఆదుకోవాలని వినతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో వడగండ్ల వర్షంతో వరి, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయినందున ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని కోరుతూ సోమవారం అర్వపల్లిలో ఎమ్మెల్యే సామేల్‌కు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, సీపీఎంల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ సబ్‌డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు బొడ్డు సైదులు, సోమయ్య, విజయ్ పాల్గొన్నారు.

మామిడి తోటల పరిశీలన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో వడగండ్లు, గాలివానతో మామిడి తోటలకు వాటిల్లిన నష్టాన్ని సోమవారం డివిజన్ ఉద్యాన అధికారి వి.ప్రమిత పరిశీలించారు. అర్వపల్లితోపాటు వివిధ గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించారు. నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు పాల్గొన్నారు.